# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 137 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | సోమవారం, 13 ఏప్రిల్ 2026 | పేజీలు : 4





స్వయంభూ టీజర్‌కు.. భారీ స్పందన
4




## రాజ్యాంగం లేకపోతే మన
# బతుకులు చీకటే..

- రిజర్వేషన్ల ఎత్తివేతకు కేంద్రం కుట్రలు చేస్తోంది..
- దళిత క్రైస్తవుల తీర్పుపై సుప్రీం కోర్టు పునఃసమీక్ష చేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, మన చౌరస్తా:** "బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనకు రిజర్వేషన్లు కల్పించకపోతే.. ఇవాళ మన పరిస్థితి ఏంటో ఊహించుకుంటేనే భయం వేస్తోంది" అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం బాంజీపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కడియం మాట్లాడుతూ .కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, పరోక్షంగా రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తోందని కడియం ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం అందులో భాగమేనన్నారు. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తించవన్న సుప్రీంకోర్టు తీర్పు సరైంది కాదని, దీనిపై కోర్టు పునఃసమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. "పుట్టుకతో వచ్చేది కులం.. మతం మధ్యలో మారుతుంది. మతం మారినంత మాత్రాన దళితుల బతుకులు మారిపోవు. సమాజంలో అంటరానితనం, అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందే" అని స్పష్టం చేశారు.పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే గొప్ప ఆస్తి చదువేనని కడియం అన్నారు. కేవలం సర్టిఫికెట్ల కోసం కాకుండా, పోటీ ప్రపంచంలో నిలబడేలా విజ్ఞానాన్ని సంపాదించాలని విద్యార్థులకు సూచించారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగం, చదువేనని గుర్తు చేసుకున్నారు. విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో దళితులు ఎదిగినప్పుడే సమసమాజం సాధ్యమవుతుందన్నారు.

### గ్రామానికి వరాల జల్లు..

గ్రామానికి పలు హామీలు ఇచ్చారు. పొలాలకు సాగునీరు అందేలా కల్వర్టుకు షట్టర్లు ఏర్పాటు చేస్తానని, విగ్రహం వరకు సీసీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రోడ్డుకు 'అంబేద్కర్ మార్గ్' అని పేరు పెట్టాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, సర్పంచ్ గైని శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ గొరిగే రవి, విగ్రహ దాత మోత్కురి రామేశ్వర్ రావు(నోకియా రావు) విగ్రహ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## చెరువుల అభివృద్ధిపై
# దృష్టి పెట్టాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- అధికారులకు కీలక సూచనలు


2 లో





# చెరువుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- అధికారులకు కీలక సూచనలు



**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్‌లోని కొత్త చెరువు, ఎల్లమ్మ చెరువు, పల్లె చెరువు అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ముఖ్యంగా పల్లె చెరువు కట్ట సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ డ్రైనేజీ నీరు కొత్త చెరువులో కలవకుండా ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్త చెరువు అభివృద్ధి పనులపై పలు సూచనలు చేస్తూ, పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ఎల్లమ్మ చెరువు వద్ద కొనసాగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించి, అక్కడ నిర్మాణంలో ఉన్న గ్లాస్ బ్రిడ్జి పనులపై ఆరా తీశారు. చెరువు కట్టపై గ్రీనరీ లాన్ ఏర్పాటు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం, అలాగే కట్టపై ఉన్న గుట్టపై వ్యూ పాయింట్ అభివృద్ధి చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న నూతన షెడ్డను పరిశీలించిన మంత్రి, సమీపంలో నిర్మాణంలో ఉన్న పోచమ్మ ఆలయ పనులను కూడా పరిశీలించారు. ఇక హుస్నాబాద్ 8, 9వ వార్డులకు సంబంధించి శ్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించి, పనులను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. పల్లె చెరువు అభివృద్ధి పనులతో పాటు బతుకమ్మ మెట్లు, కట్ట బండ్ చుట్టూ రెయిలింగ్ నిర్మాణంపై కూడా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# చిగురుమామిడిలో మంత్రి పర్యటన



**కరీంనగర్, మన చౌరాస్తా :** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని స్థల పరిశీలన చేసి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రతిపాదిత తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి, సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో 1 నుండి 12వ తరగతి వరకు ఆధునిక సౌకర్యాలతో పాఠశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైమరీ, హైస్కూల్, జూనియర్ కాలేజ్ ఒకే ప్రాంగణంలో ఉండేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు తెలిపారు. అనంతరం చిగురు మామిడి రైతు వేదికలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం (SMAM 202526) కింద రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. మొత్తం 24 మంది రైతులకు రూ.40.80 లక్షల విలువైన రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లు తదితర యంత్రాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ఎన్నో సంవత్సరాల తరువాత వ్యవసాయ పనిముట్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఇంకా అవసరమున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడ్డి మోపులు కట్టే బెయిలర్లకు ఎక్కువ డిమాండ్ ఉందని, రైతులు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని చెప్పారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు లేవని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సాహంపై మాట్లాడుతూ, తాను కూడా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నానని, 5 ఎకరాలకు పైబడిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. చిన్న గ్రామాల్లో 50 ఎకరాలు, పెద్ద గ్రామాల్లో 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు విస్తరించాలని చెప్పారు. ఈ సాగులో ప్రకృతి, కోతుల వంటి సమస్యలు తక్కువగా ఉంటాయని వివరించారు. అలాగే సాగునీటి కాలువల పనులు త్వరగా పూర్తి చేస్తామని, ఇటీవల గౌరవెల్లి ప్రాజెక్ట్‌పై సమావేశం జరిగినట్లు తెలిపారు. కాలువలకు భూమి ఇచ్చిన రైతులకు త్వరలోనే చెల్లింపులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. చిగురు మామిడి కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం 4 ఎకరాల స్థలం గుర్తించినట్లు పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆలస్యం చేయకుండా వెంటవెంటనే అందిస్తున్నామని చెప్పారు. రేకొండ భూసమస్యపై ముఖ్యమంత్రిని కలిసి చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సర్పంచ్ ఆకవరం భవానీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో, ఇతర ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



# సత్తా చాటిన ఎస్వీఎస్ విద్యార్థులు

**జనగామ, మన చౌరాస్తా :** ఐపీఈ ఏప్రిల్ 2026 ఫలితాల్లో జనగామ జిల్లా కేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో ఉన్నా శ్రీ సాయివాణి ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు తమ సత్తా చాటారు. జనగామ జిల్లా మొదటి ర్యాంక్ తో పాటు జిల్లాలో అత్యధిక ఉత్తీర్ణత శాతం 95% సాధించిన ఏకైక కళాశాల గా SSV నిలిచింది. ద్వితీయ సంవత్సరం MPHW(F) గ్రూపులో సామల గాయత్రి 953/1000 సాధించింది. MLT గ్రూపులో 1000 మార్కులకుగాను 901మార్కులతో కర్రే ఉమేష్ కుమార్ జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించాడు.అలాగే ప్రథమ సంవత్సరం MLT గ్రూపులో బీకురి రవి 482/500 మొహమ్మద్ ఫయాజ్ 477/500 మరియు MPHW(F) గ్రూపులో కేంగార్ల సౌమ్య 475/500 మార్కులతో డివిజన్ స్థాయిలో ర్యాంకులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అందరిని కళాశాల కరెస్పాండంట్ కూటిగంటి రమేష్, ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ దూసరి నవీన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కూరెళ్ల పర్శరాములు అధ్యాపకులు బీరకూరి రవి, నల్ల సుష్మిత అభినందించారు.



ఎండీ.ఫయాజ్ , (477 / 500) MLT -I



కె.సౌమ్య (475/500), Mphw(f)-first year

# ప్రతిభ చాటిన భీమదేవరపల్లి విద్యార్థులు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకొచ్చారు. కృషి, పట్టుదల, గురువుల మార్గదర్శకత్వంతో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నారు. వంగర పి.వి. రంగారావు బాలికల విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న గోపు రాణి 994 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. చిన్న గ్రామం నుంచి వచ్చిన ఈ విద్యార్థిని తన కృషితో అందరికీ ఆదర్శంగా నిలిచింది. అలాగే అదే విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బి. అఖిల 463 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవడం విశేషం. ముల్కనూర్ మోడల్ స్కూల్‌కు చెందిన గుర్రం మేఘన బైపిసి విభాగంలో 959 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. వైద్య రంగంలో ముందుకు వెళ్లాలనే లక్ష్యంతో ఆమె నిరంతరం కృషి చేస్తూ ఈ ఫలితాన్ని సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ విజయాల వెనుక విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల ప్రోత్సాహం ముఖ్య కారణమని పాఠశాలల ప్రిన్సిపాల్స్ పేర్కొన్నారు.



గుర్రం మేఘన,
బైపీసీ (959/1000)

గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించగలరని ఈ ఫలితాలు నిరూపించాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలల యాజమాన్యం ఘనంగా అభినందించింది. భవిష్యత్తులో వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. మండలంలోని ఇతర విద్యార్థులకు వీరు ప్రేరణగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ కాలేజ్ టాప్

- బైపీసీలో 100 శాతం పాస్
- ఉత్తమ ఫలితాలు సాధించిన
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

**(జనగామ, మన చౌరాస్తా : )**
తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాలుర1 జనగామ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో విజయ దుందుభి మోగించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో విష్ణువర్ధన్ (965/1000), బీ.అజయ్ (954 /1000), సి.హెచ్ కార్తీక్ (950/1000) మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో కే.ఆనంద్ (954 /1000) మమ్మద్ కుద్దూస్ (944/1000), ఏ.వీరారెడ్డి (852 /1000) మార్కులు సాధించారు. బైపిసి మొదటి సంవత్సరం విభాగంలో యు.స్పార్తకస్ & ఈ . సీమోన్ ఇద్దరూ (431/440) మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో హర్షద్ పాషా (452/470), ఎం. తేజ్విక్, (449/470), దీపక్ (429/ 470). మార్కులు సాధించారు. మైనార్టీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనలో తోడ్పాటు అందించిన అందజేసిన టేమ్రిస్ సెక్రటరీ షఫీ ఉల్లా, కృషి చేసిన జనగామ డి.ఎం. డబ్ల్యూ. ఓ. డాక్టర్ విక్రమ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్. ఎల్ .సి. డాక్టర్ సతీష్ కు కళాశాల ప్రిన్సిపాల్ పోతు అనిల్ బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనలో కృషి చేసిన అధ్యాపకులతో పాటు విద్యార్థులను ఆయన అభినందించారు.


విష్ణువర్ధన్ (965/1000 Bpc)


యు.స్పార్తకస్ (431/440 Bipc-1)


K. Anand (954/1000 mpc)


హర్షద్ పాషా (452/470 mpc-1)



బి.అజయ్, (954/1000 Bpc-2)


సిహెచ్. కార్తీక్, (950/1000 Bpc-2)



ఎండీ.కుద్దూస్, (944/1000 Mpc 2)


ఏ.వీరా రెడ్డి, (852/1000 Mpc 2)


ఇ.శ్రీమోన్, (431/440 Bpc -1)


కె.వంశీ, (420/440 Bpc -1)


ఎం.తేజ్విక్, (449/470 Mpc -1st)


సి.హెచ్. దీపక్, (429/470 Mpc -1 )



# ఘనపూర్ అభివృద్దే నా లక్ష్యం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్, మన చౌరాస్తా :** పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాకారమవుతోందని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని తానేదార్పల్లి గ్రామంలో రూ. 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ,4.55 కోట్లతో నిర్మించిన 91ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలోనే తానేదార్‌పల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పైలెట్ గ్రామం గా ఎంపిక చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఒక్క గ్రామంలోనే రూ. 4 కోట్ల 55 లక్షల వ్యయంతో 91 ఇళ్లను మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలోనే మన నియోజకవర్గం ఇళ్ల నిర్మాణంలో ముందు వరుసలో ఉందని, దాదాపు 80 శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. అధికారులు, సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించి, మే 31వ తేదీలోగా మొదటి విడత నిర్మాణాలను పూర్తి చేయించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కడియం పేర్కొన్నారు. గత రెండు ఏళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా వంటి ఆరు గ్యారంటీ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, గతంలో అవకాశం ఉన్నప్పుడు పథకాలను, పదవులను అమ్ముకున్న వారు ఇప్పుడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఎవరెన్ని విమర్శలు చేసినా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ఏకైక ఎజెండా" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హరిత ఇంద్రారెడ్డి, బలిదే వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, హౌసింగ్ ,పి.ఆర్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాల్లో 'ఏబీవీ' విద్యార్థుల ప్రభంజనం

- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన యజమాన్యం



**జనగామ, మన చౌరాస్తా :** ఇంటర్ ఫలితాలలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎబివి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడంపై యజమాన్యం హర్షం వ్యక్తం చేసింది ఆదివారం ఉదయం ఇంటర్ ఫలితాలను ప్రకటించిన వెంటనే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కనకరాజు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం పి సి మొదటి సంవత్సరం విభాగంలో చిరుచునగండ్ల వర్షిత, సిరికొండ వెంకటేష్ 466/470 మార్కులతో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్, దొంతుల హాసిని 465/470, దేవర బోయిన సాత్విక్, కావటి సిద్ధు 464/470, బైరగోని మధురిమ, సందెనబోయిన సాహితీ, బాలింగల హర్షవర్ధన్ 463/470 మార్కులు, బై పి సి మొదటి సంవత్సరం విభాగంలో బానోతు తేజస్వి 436/440, మారపాక అఖిల 435/440, సి ఇ సి మొదటి సంవత్సరం విభాగంలో అయేషా సాదియా 481/500, ఒకేషనల్ విభాగంలో యాంగల్ల సిరి 461/500 మార్కులు సాధించారు అని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎం పి సి ద్వితీయ సంవత్సరం విభాగంలో మీసాల సాయి నిఖిల్ 991/1000, మోటికే మౌణ్యశ్రీ 990/1000, బై పి సి ద్వితీయ సంవత్సరం విభాగంలో బానోతు ఆశ 984/1000, రాపాక అర్చన 982/1000 సి ఇ సి ద్వితీయ సంవత్సరం విభాగంలో తూర్పాటి చరణ్ 965/1000, ఒకేషనల్ విభాగంలో భారతాల చంటి శ్రీశాంత్ 983/1000 మార్కులతో ప్రభంజనం సృష్టించారు అని తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా ఇంటర్ ఫలితాల్లో ఏబీవీ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటు తున్నారని ,విద్యార్థుల పట్టుదల ,అధ్యాపకుల కృషి మరువరానిదని అన్నారు. ఇంతటి ఫలితాలను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ కనకరాజు, శ్రీనివాస్, అధ్యాపకుల బృందం అభినందన తెలియజేశారు.



# కోడూర్‌లో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనలు

**రఘునాథపల్లి, వెలుగు:** రఘునాథపల్లి మండలం కోడూర్ గ్రామంలో శ్రీ అక్క మహంకాళీ, బీరప్ప కామారతి, బుగ్గ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. కురుమ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఈ వేడుకలు ఆదివారంతో ముగియనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామంలో విగ్రహాల నగర సంకీర్తనను కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం హోమం, జలాభిషేకం, పుష్పాభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన విగ్రహ ప్రతిష్ఠాపన ఆదివారం జరగనుంది. శ్రవణ నక్షత్రయుక్త శుభలగ్న మందు ఉదయం 9:30 గంటలకు అక్కమ్మహంకాళి, బీరప్పకామరాతి, బుగ్గ పోచమ్మల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

**వచ్చే నెలలో కల్యాణోత్సవాలు..**

మే 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు శ్రీ బీరప్ప స్వామి వారి కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జోగు గట్టయ్య,(మాజీ సర్పంచ్ ), గొరిగే భాస్కర్ (మాజీ ఎంపీటీసీ), కురుమ సంఘం కోశాదికారి సానిక ఉమేందర్, కుల పెద్ద మనుషి కర్రె రాములు , పూజరి గోరిగె పెద్ద మాదయ్య, కమిటీ సభ్యులు రేగు భాస్కర్, సానిక చంద్రయ్య , గోరిగె యాదయ్య, కోల్పున్న వెంకన్న, భూష కుమార్, కౌడె వినోద్ , కోల్పుల భిక్షపతి, కురుమ సంఘం పాల్గొన్నారు.

# స్వయంభూ టీజర్‌కు భారీ స్పందన

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' ఏప్రిల్ 16న విడుదల కాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**